

సమావేశంలో మాట్లాడుతున్న ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, టీఎస్ఎంఐడీసీ చైర్మన్ శ్రీనివాస్

# ఆశీర్వదించండి.. అండగా ఉండి సేవచేస్తా

- బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చింతా ప్రభాకర్
- ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్‌దే గెలుపు
- కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం

సంగారెడ్డి, అక్టోబర్ 17 : తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి దేశంలో ఏ రాష్ట్రంలో జరగడంలేదని, అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి రాష్ట్రం ఆదర్శమని, మూడోసారి జరుగనున్న శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టే గెలిచేదని బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జులు రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ భైపాల్‌రెడ్డి, టీఎస్ఎంఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌లతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సారి ఎన్నికల్లో ఆలోచించి ప్రజలకు అందుబాటులో ఉండే తనను గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా తనకు అవకాశం ఇచ్చారని, ప్రజలు ఆశీర్వాదించాలన్నారు.

### ప్రజల కోసం ఆలోచించే నాయకుడు చింతా ప్రభాకర్..

**- టీఎస్ఎంఐడీసీ చైర్మన్ శ్రీనివాస్, ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి**

నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకుడు చింతాప్రభాకరని, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులకు ప్రత్యేక ధన్యవాదాలని టీఎస్ఎంఐడీసీ చైర్మన్ శ్రీనివాస్, ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. సంగారెడ్డి నియోజకవర్గాన్ని గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా ఇస్తామని, ప్రజల నాయకుడు చింతా ప్రభాకర్‌ను గెలిపించే బాధ్యత ప్రజలపై ఉందన్నారు. తెలంగాణ ద్రోహుల అడ్రస్ గల్లంతు చేయాలని, అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే ఆదర్శమని గుర్తుచేశారు. జిల్లా కేంద్రానికి మెడికల్ కళాశాలతో సహా అనేక పనులు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందన్నారు. పదవి లేకపోయిన ప్రజల సమస్యలు పరిష్కరించి నిత్యం ప్రజల మధ్యలో ఉండే నాయకులు చింతా ప్రభాకర్ అని అందుకే ప్రభాకర్‌ను గెలిపించాని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, నాయకులు జైపాల్‌రెడ్డి, లియాకత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థిని ఆశీర్వదించండి

- నేడు జహీరాబాద్ మండలంలో ఎన్నికల ప్రచారం ప్రారంభం
- జహీరాబాద్ ఆత్మకమిటీ చైర్మన్ పెంటారెడ్డి, మండలాధ్యక్షుడు తట్టు నారాయణ




సమావేశంలో మాట్లాడుతున్న జహీరాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి, మండలాధ్యక్షుడు తట్టు నారాయణ

జహీరాబాద్, అక్టోబర్ 17 : జహీరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా పని చేస్తున్నారని ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తట్టు నారాయణ తెలిపారు. మంగళవారం జహీరాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో వారు మాట్లాడారు. బుధవారం జహీరాబాద్ మండలంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు పర్యటిస్తారన్నారు. ఉదయం 9 గంటలకు బుర్థిపాడులో ప్రచారం చేస్తారన్నారు. ప్రచారానికి జహీరాబాద్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్ తన్వీర్, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చెరాగ్‌పల్లి మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాజశేఖర్, సర్పంచులు రాజు, శెట్టిరాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలి

**సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ శరత్, అధికారులు

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 17 : జిల్లాలో నిర్వహించనున్న శాసన సభ ఎన్నికల నేపథ్యంలో అన్ని రకాల ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు వారికి కేటాయించిన ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా ఎస్పీ రూపేశ్‌తో కలిసి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, వీడియో సర్వేలెన్స్ బృందాలు, వీడియో వీవింగ్ బృందాలు, సహాయ వ్యయ పరిశీలన బృందాలు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్వోలు, ఏఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులందరూ ఎన్నికల నిబంధన మేరకు పనిచేయాలని పేర్కొన్నారు. నియోజకవర్గాల వారిగా అన్ని బృందాలు తమ తమ విధులు బాధ్యతగా పూర్తి అవగాహనతో పనిచేయాలన్నారు. ఆయా సర్వేలెన్స్ బృందాలు విధిగా పర్యవేక్షణ చేపట్టాలని, కమ్యూనిటీ హాళ్లు, ఫంక్షన్ హాళ్లతోపాటు, మ్యారేజ్ హాల్‌లను సైతం తనిఖీ చేసి అక్కడ ఏమైనా ఎన్నికలకు సంబంధించిన ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తుంటే ఆ వివరాలను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు నివేదికలను అందించాలన్నారు. ఓటర్లను అడ్డగించినా, ప్రభావితం చేసినా, భయభ్రాంతులకు గురిచేయడం, ప్రలోభాలకు గురిచేసినా వనరబిలిటీగా పరిగణించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. పరిశ్రమలలో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలను ఆయా రిటర్నింగ్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు సందర్శించి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు నివేదిక ఇవ్వాలన్నారు. జిల్లా ఎస్పీ రూపేశ్ మాట్లాడుతూ ఎన్నికలు పూర్తయ్యే వరకు అందరూ అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, అదనపు ఎస్పీ అశోక్, డీఆర్వో నగేశ్, రిటర్నింగ్ అధికారులు, వివిధ సర్వేలెన్స్ బృందాలు, సెక్టోరియల్ అధికారులు, వ్యయ పరిశీలకులు, ఏఆర్వోలు పాల్గొన్నారు.

### సిద్ధంగా ఉండాలి

సంగారెడ్డి జిల్లాలో ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన ఆయా బృందాలు పూర్తి సంసిద్ధతతో సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురిలతో కలిసి ఎన్నికల నోడల్ అధికారులతో ఆయా ఎన్నికల పనుల పురోగతి, సంసిద్ధతపై నోడల్ అధికారులతో మాట్లాడారు. ఆయా బృందాల ఎన్నికల సంసిద్ధత ప్రణాళికపై ఆరా తీశారు. ఆయా నోడల్ అధికారులు తమ పనులు ముందస్తు ప్రణాళికతో చేసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, రిటర్నింగ్ అధికారి రవీందర్‌రెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు రాధాబాయి, మహిపాల్‌రెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కే సంపూర్ణ మద్దతు

**ఏకగ్రీవ తీర్మానం చేసిన పటాన్‌చెరు నాయీబ్రాహ్మణ సంఘం**

**కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, అక్టోబర్ 17 : మా మద్దతు బీఆర్ఎస్‌కే అంటూ పటాన్‌చెరు పట్టణ నాయీబ్రాహ్మణ సంఘం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. పటాన్‌చెరు పట్టణంలోని జీఎమ్మార్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి పట్టణ నాయీ బ్రాహ్మణ సంఘం మద్దతు ప్రకటించింది. ఎమ్మెల్యేను నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు, సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ నాపై అభిమానంతో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటించడంపై కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ప్రతి ఎన్నికల్లో నాకు అండగా ఉంటున్నారన్నారు. నాయీబ్రాహ్మణ కుటుంబాలు ఏకగ్రీవంగా నాకు ఓటేస్తామని హామీనివ్వడాన్ని స్వాగతిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా నాయీబ్రాహ్మణ నాయకులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిలంటేనే మాకు అభిమానమన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, గూడెం మధుసూదన్‌రెడ్డి, నాయీ బ్రాహ్మణ సంఘం పట్టణాధ్యక్షుడు శ్యామ్, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి వినోద్, నారాయణ, చంద్రయ్య, నర్సింగరావు, వెంకటేశ్, నిరంజన్, దినేశ్ కుమార్, విష్ణు, పద్మనాభం, శివ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరికల జోష్

**ఎమ్మెల్యే కాంతి కిరణ్ సమక్షంలో చేరిన సిరూర్ గ్రామ కాంగ్రెస్ నేతలు**



వట్‌పల్లి: ఎమ్మెల్యే సమక్ష్యంలో పార్టీలో చేరుతున్న సిరూర్ కాంగ్రెస్ నాయకులు

వట్‌పల్లి, అక్టోబర్ 17: రాయికోడ్ మండలంలో కాంగ్రెస్‌కు గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకుడు మీరాపటేల్‌తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు మంగళవారం కాంగ్రెస్‌ను వీడి ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్ష్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారితోపాటు అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు కృష్ణ తదితరులు బీఆర్ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని పక్క రాష్ట్రాలు సైతం మెచ్చుకుంటున్నాయన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం–16k to 18k ఏజెంట్ కమిషన్ 6k, Ph: 9640468899, 9640258899.
NT-320252-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657